కారణములు యింతవరకు కనుగొనబడలేదు. బహుశా విమానపు రెక్కలమీద మంచుపట్టుచుండి వానిని తిని వేయుచుండుటచేతనే ఐ వుండును. ఈ ప్రమాదములను పోగొట్టుటకు మంచు అమితముగా పట్టు విమానపురెక్కల చివరభాగమున రబ్బరుట్యూబులను ఉపయోగించుచున్నారు. ఈరబ్బరు గొట్టములలోనికి గాలిని ఎక్కించుచు తీసివేయుచు ఉండుటచే రెక్కలపై మంచు ముద్దకట్టకుండ ద్రవమై రెక్కలపై ప్రాకిపోవుటకు వీలుగా నున్నది.

రబ్బరు తివాసులు, రబ్బరు దుస్తులు, రబ్బరు కుర్చీలు, రబ్బరు కిటికీలతోనున్న రబ్బరు యిండ్లు, రబ్బరు జోళ్ళతో నడుచుటకు వీలుగానుండు రబ్బరురోడ్లు, కొంత కాలంలో అంతా రబ్బరుమయం చూడగలమని తోచుచున్నది.

సీజన్ టిక్కెట్లరోజులలో నేనా మనరైల్వేవారు రబ్బరు రైళ్లను ఉపయోగించిన ఎంతమంది ఎక్కినా స్థలము పెరుగుచుండి ప్రజలు సుఖపడుదు రేమో ?


# బర్మాలో

## పప్పు నర్సిరెడ్డి బ్రదర్సు

నెం, 112, 28-వ వీధి (రెడ్లవీధి)
రంగూను

అనువారిని ఆంధ్రభూమి ఏజెంట్లుగ నియమించినాము.




# శాశ్వతోల్బణము

కవికొండల
**వెంకటరావు,** బి.ఏ;బి.ఎల్

౧. మాయలాడి విప్పేది
మనస ? లేక మేనిచీర ?
గేయమపుడె చెదరిపోయి
కోయిలదే గొంతునొక్క.

౨. చందురులో కందుగుండ
పయనించిన చుక్కకలదె ?
మందగమన కందుగలో
ఆర్ద్రిభావమీదగలన ?

3. తెలి తెలినవు ముసుగుచాటు
ఎఱ్ఱఎఱ్ఱఎఱ్ఱ పెదవిచూపి
కుందరదం అందికదా
'అందెనా అధరామృత'మని.

౪. ఎఱ్ఱఎఱ్ఱఎఱ్ఱ పెదవిచాటు
వెలితిలేని పళ్లుచూపి
అందకత్తె అంది కదా
'సందుకనెదె డెందము' కని.

౫. విందామని యుండె నింక
వీనువిందుగా చెలినుడి,
కాని పయట కొంతజారి
కనిపించెను కుచయుగళము.

౬. పలుకబోదు తాకుసింత
కాని నేను పలుకుదునా
కొండకోన మొఱసినట్టు
దండిగాను మ్రోగునేమొ ?

౭. చీకటిలో చిన్నదియై
వెలుతురులో పెద్దదియై
వెలుగుగొలుపు నవియెవ్వి ?
ముగదచనులె! సొగసిచనులె!

౮. తీఅని తమి తేటచూచి
ముత్తెసరం బెత్తియొత్త,
బుగ్గలదుగ మొగ్గుసూ...
దగ్గఅయ్యె తరుణిమోము.

౯. ఏమన్నానో యిప్పుడు
జ్ఞప్తిలేదు సుండినాకు.
పోతరంపుం బోటిమోవిమీద
ముద్దుపెట్టినానా? సరి!

౧౦. సకియకనుల రెంటిలోకి
వొక్కచూపుగా చూస్తూ
దారికనక అనుభవిస్తి
వీరసుఖము, ధీరసుఖము.


# ఆహారవిజ్ఞానం

ఆర్ష గ్రంథాల్లోంచి
క్రోడీకరించి వ్రాసిన
—: ఉత్తమగ్రంథం :—
డా. ఆచంట లక్ష్మీపతిగారు
ఇంకా ఇతర ప్రముఖులు
విశేషంగా ప్రశంసించిన
ఈ గ్రంథాన్ని
వైద్యులు — వైద్యవిద్యార్థులు
ఆరోగ్యాభిలాషులు
— విధాయకంగా చదవాలి —
వెల రు. 2—0—0.

కర్త :
డాక్టర్ :
మల్లాదిరామమూర్తిశాస్త్రి

పుస్తకాలకు :
వంగల అచ్యుతరామయ్య.
భీమవరం — ప. గోదావరి.